
ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
మంగళవారం 25 నవంబరు 2025 www.prajaswaramdaily.com 4 pm

# తాళం పగలగొట్టి ఇంట్లో చోరీ



**తూప్రాన్, నవంబర్ 25 (ప్రజాస్వరం) :** ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లో చోరీ చేసిన సంఘటన ఏ జిల్లా తూప్రాన్ పట్టణంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపి వివరాల మేరకు పట్టణానికి చెందిన ఫిరోజ్ పాషా పైన గదికి తాళం వేసి కింద కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాత్రి నిద్రించాడు. గుర్తుతెలియని దుండగులు పక్క బిల్డింగ్ నుంచి చొరబడి వీరి ఇంట్లో పైన గదీ తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న 6 తులాల బంగారం,25 తులాల వెండి,25 వేల నగదు తో పాటు 2 ఇంపోర్టెడ్ గడియారాలు దొంగిలించారు అన్నారు. ఉదయం గదిలోకి వెళ్లి చూసేసరికి బీరువా తాళపు తెరిచి ఉండడంతో కుటుంబ సభ్యులు తూప్రాన్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న తూప్రాన్ ఎస్సై శివానందం చోరీ జరిగిన తీరును పరిశీలించి క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తున్నామన్నారు.



# కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య



**మెదక్ నవంబర్ 25 (ప్రజా స్వరం):** కుటుంబ కలహంలో యువకుడు స్కూల్ ఆవరణలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గడ్డ మీది ఉమా మహేశ్వర్ (23) బాచారం నుండి దీపిక ను వివాహం చేసుకున్నాడు. సోమవారం ఇంటి వద్ద కుటుంబీకుల మధ్య గొడవ తలెత్తిందని సమాచారం. దీంతో మనస్తాపం చెందిన ఉమహేశ్వర్ స్థానిక పాఠశాలలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యువకుడి ఆత్మహత్యకు సంబందించిన పూర్తి వివరాలు తీయాల్సి ఉంది.

# మహిళా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

## శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మేడ్చల్లో వడ్డీ లేని రుణాల పంపిణీ




**మేడ్చల్ / శామీర్ పేట (ప్రజా స్వరం) :** మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శామీర్ పేట మండలం అలియాబాద్ లో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన 3120 మహిళా సంఘాల సభ్యులకు రూ. 2 కోట్ల 33 లక్షల వడ్డీ లేని రుణాలను పంపిణీ లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కలెక్టర్ మను చౌదరి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమీటీ చైర్మన్ నర్సిములు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు అజేయ లక్ష్మి, మహిళా సంఘాల సభ్యులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం లో గత 24 నెలలుగా రెండు కోట్ల 53 లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేశారని తెలిపారు. మహిళలు విద్యావంతులైతే తమ పిల్లలను తీర్చిదిద్దుకుంటారని అందుకోసం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రపంచంలోనే దేశ అధ్యక్షులు, పలు కంపెనీల సీఈవోలుగా మహిళలు ఉన్నారన్నారు.. మహిళలతోనే కుటుంబాలు సమాజాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళలు తమ ఉత్పత్తులకు పదును పెట్టి ప్రపంచ మార్కెట్లతో పోటీపడాలని జిల్లా కలెక్టర్ మనో చౌదరి అన్నారు. మహిళలు విద్యావంతులై అభివృద్ధి చెందుతూనే ఆ సమాజం ఆ దేశం ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఇంటి పనులు వంట పనులు వీటికి తోడు అభివృద్ధి కోసం అయినా ఆర్థిక వ్యవహారాలలో మహిళలు ముందుకు రావాలని మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మహేష్ గౌడ్, ముజబుద్దీన్, ఆర్డీఓ, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు తప్పిన ప్రమాదం

**వేములవాడ, ప్రజాస్వరం :** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు త్రుటిలో ప్రమాదం తప్పింది. కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి ఆయన వేములవాడ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంగళవారం పరిశీలించారు. ఇన్‌చార్జి కలెక్టర్ గరీమ అగర్వాల్, పార్టీ నేతలతో ఆయన కలిసి గృహ సముదాయం వద్ద బేస్‌మేంట్‌పై నిల్చొని పరిశీలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా కుంగింది. అప్రమత్తమైన నేతలు. శ్రీనివాస్ కింద పడిపోకుండా పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.




# మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం ముందుకు

**మహిళలని కోటీశ్వరులు చేయడమే లక్ష్యం**

**ఇది ప్రజా ప్రభుత్వం మహిళల, రైతుల పక్షపాతి**


**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**మెదక్ / చిన్నశంకరంపేట , నవంబర్ 25 (ప్రజా స్వరం):** మహిళా సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, అదనపు కలెక్టర్ నగేష్ తో హాజరయ్యారు.మెదక్ జిల్లాకు సంబంధించి 30 కోట్ల రూపాయలు నియోజకవర్గానికి సంబంధించి రెండు కోట్ల 88 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. చిన్న శంకరంపేట మండలంలోని కోరిపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరో సారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నదనీ అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందనీ అన్నారు.

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించిందనీ అన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించిందనీ, అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, వికలాంగులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సాయంత్రమే పంచాయతీ నగారా

## 6 గంటలకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికముదిని మీడియా సమావేశం



హైదరాబాద్, ప్రజాస్వరం : గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగనుంది. దీనికి సంబంధించిన షెడ్యూలు, నోటిఫికేషన్ ఇవాళ సాయంత్రం విడదల కానుంది. 31 జిల్లాల్లోని 545 గ్రామీణ మండలాల్లోని 12,760 గ్రామ పంచాయతీలు, 1,13,534 వార్డుల్లో రాష్ట్ర ఎన్నికల కమిషన్(ఎస్ఈసీ) నోటిఫికేషన్‌ను జారీ చేయనుంది. మూడు ఫేజ్‌లలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు అనుమతినివ్వగా పంచాయతీరాజ్‌శాఖ, ఎన్నికల సంఘం ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేపట్టాయి. సాయంత్రం 6గంటలకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించనున్నారు.

**ఎన్నికల పిటిషన్లపై హైకోర్టులో విచారణ**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పిటీషన్లపై ఇవాళ హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ చేపట్టనుంది. వాస్తవానికి సోమవారమే విచారణ జరగాల్సి ఉండగా మంగళవారానికి వాయిదా పడింది. పాత రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని హైకోర్టుకు వెల్లడించేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ ఇప్పటికే రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌కు నివేదికను సమర్పించింది. మంగళవారం జరిగే కేబినెట్ భేటీలో చర్చించి పంచాయతీ ఎన్నికల తేదీలను ఖరారు చేయాలని యోచిస్తోంది. ఇప్పటికే మూడు దశల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం ప్రతిపాదనలు సమర్పించగా వాటిని తెలంగాణ ప్రభుత్వం పరిశీలించింది.